క్లుప్తంగా

ఉండిలో సామూహిక అక్షరాభ్యాసాలు



సరస్వతీదేవి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులు

ఉండి: స్థానిక పార్వతీసమేత చెన్నమల్లేశ్వర స్వామి, స్వయంభూ మహిషాసురమర్దిని ఆలయంలో వసంతపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సరస్వతీదేవికి విశేష పూజలు, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు అమ్మవారి సమక్షంలో అర్చకులు అక్షరాభ్యాసం చేయించారు. భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, చిన్నారులు, తల్లిదండ్రులు, భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి కిరీటం సమర్పణ



అమ్మవారికి వెండి కిరీటం సమర్పిస్తున్న దృశ్యం

వీరవాసరం: వీరవాసరం గ్రామ దేవత శ్రీ గోగులమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన పెమ్మరాజు సత్యనారాయణ, జయశ్రీ దంపతులు 1.50 కిలోల వెండితో తయారు చేయించిన కిరీటం బుధవారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి కిరీటాన్ని అలంకరించారు. పూజా కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులు పెమ్మరాజు గోపాలక్ష్మి, లక్ష్మీదేవి, అమిరపు నాగభూషణశర్మ, ఆలయ ఈవో రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

అధికారుల హామీతో ఆందోళన విరమణ



పాలకొల్లు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని రామయ్య హాలు జీ+1 లే అవుట్‌లో అమ్మవారి విగ్రహం కోసం మునిసిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున హిందువులు బుధవారం ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు ఆందోళన కొనసాగింది. విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, భజరంగదళ్ కార్యకర్తలు సంఘీభావంగా పాల్గొన్నారు. డిప్యూటీ కలెక్టర్ భీమారావు, ఆర్డీఓ ఎంఏ అంబరీస్, డీఎస్పీ కె.రవి మనోహరాచారి మునిసిపల్ కార్యాలయానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. మునిసిపల్ సిబ్బంది జీ+1 కాలనీ నుంచి తీసుకువచ్చిన అమ్మవారి విగ్రహాన్ని తమకు అప్పగించాలని ఆ కాలనీ వాసులు పట్టుబట్టారు. అయితే మూడు రోజుల పాటు అమ్మవారి విగ్రహానికి పూజలు జరుపుకోవచ్చని, అలాగే వచ్చే సోమవారం అమ్మవారి విగ్రహాన్ని అప్పగిస్తామని ఆందోళనకారులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

నీటి ఎద్దడి లేకుండా సమన్వయంతో పని చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి

పెనుమంట్ర: అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వేసవిలో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి కోరారు. పెనుమంట్ర మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తాగునీరు సాగునీరు సక్రమంగా అందేందుకు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుందని వాటిని సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. ముఖ్య అతిథి జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి మాట్లాడుతూ గ్రామాలలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు కూడా గణనీయంగా చేపట్టి పూర్తి చేశామన్నారు. ఈసందర్భంగా జిల్లాలో రిపబ్లిక్‌డే సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకుని ఇటీవల తూర్పు గోదావరి జిల్లాకు బదిలీపై వెళ్లిన తహసీల్దార్ డీవీఎస్ అశోక్‌వర్మను స్థానిక ప్రజా ప్రతినిధులు, సమావేశంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఈది అనిత, వాసంశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నీతికి, నిజాయితీకి నిలువుటద్దం సీఎం జగన్

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



భీమవరంలో వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): నీతికి, నిజాయితీకి నిలువుటద్దం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నాలుగో విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం బుధవారం స్థానిక త్యాగరాజ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేశారన్నారు. మహిళలకు ఇచ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా మహిళలకు 4 విడతలుగా రుణమాఫీ చేసి నీతికి నిజాయితీకి నిలువుటద్దంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల పాటు కరోనా ప్రభావంతో రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గినప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేసి దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రి ఘనత సాధించారన్నారు. భీమవరం నియోజకవర్గంలో నాలుగు విడతలుగా డ్వాక్రా మహిళలకు రూ 159 కోట్ల రూపాయలను రుణ మాఫీ చేశామన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తూ 5 లక్షల నుంచి 25 లక్షల వరకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో అమలు చేస్తూ ఉచితంగా వైద్య సేవలు అందిస్తునారన్నారు. ప్రతి కుటుంబం కూడా ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో నవరత్న పథకాలను ఏర్పాటు చేసి మహిళల బ్యాంకు ఖాతాల్లోకి సంక్షేమ నిధులను జమ చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మంది పేదలకు సొంతింటి కలను నెరవేరస్తున్నారు. పెన్షన్ కోసం పంచాయతీల వద్ద పడిగాపులు కాసే ఇబ్బందులను తొలగించి ప్రతినెలా 1నే తెల్లవారుజామునే ఇంట వద్దే పెన్షన్ సొమ్మును వలంటీర్లు ద్వారా అందించడం, గ్రామంలోనే అన్ని రకాల సేవలు అందించడానికి సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సిఎం జగన్ సాకారం చేశారన్నారు.

మోసం, దగా, కుట్రలకు కేరాఫ్ అడ్రసు చంద్రబాబు

మోసం,దగా,కుట్రలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రసు నిలుస్తారన్నారు. 2014లో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు హామీలను ఒక హామీ కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడన్నారు. దాంతో ప్రజలు 2019 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని 23 సీట్లకు మాత్రమే పరిమితం చేశారని గుర్తిచేశారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలని చంద్రబాబు రావణాసురుడు మాదిరిగా ప్రజల ముందుకు వస్తున్నారని, బాబుకు తోడుగా మాయలేడిగా పవన్ కల్యాణ్ ఆయనకు సహకరిస్తున్నారన్నారు. తన వల్ల మేలు జరిగితేనే ఓటు వేయండి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దమ్ము ధైర్యంతో చెబుతున్నారని మరోసారి ఆయన ముఖ్యమంత్రి గా ప్రజలకు మరింత సంక్షేమ,అభివృద్ధి పాలన అందిస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఉమాబాల, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లిబాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్పీటీసీ సభ్యురాలు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, జేసీఎస్ కన్వీనర్లు నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వీరవాసరం మండల పార్టీ అధ్యక్షులు కడలి ధర్మారావు, కొల్లి ప్రసాద్, మానుకొండ ప్రదీప్, పాలవెల్లిమంగ, అల్లూరి నాగవల్లి,కాసుబోయిన వెంకటరమణ, వేంద్ర దుర్గా,కోళ్ళబాలకృష్ణ, కొట్టి కుటుంబరావు,మద్దుల కరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపవాస ప్రార్థనలు ప్రారంభం



మాట్లాడుతున్న పాస్టర్ జార్జ్‌ముల్లర్

ఉండి: క్రైస్తవుల 40 రోజుల ఉపవాస (లెంట్) ప్రార్థనలు బుధవారం ప్రారంభమయ్యాయి. భస్మ బుధవారంగా ఆచరించి, బాప్టిస్టు, లూథరన్ చర్చిల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉపసవాస ప్రార్థనలు చేశారు. చెరుకువాడలో పాస్టర్ రెవరెండ్ ఎస్ జార్జ్‌ముల్లర్ మాట్లాడుతూ మనిషిలోని పాపాలు పోయి పరిశుద్ధులు కావాలన్నదే ఉపవాస ప్రార్థనల ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్కరూ ఎవ్వరినీ ద్వేషించకుండా, శత్రువుని కూడా ప్రేమించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. క్రైస్తవులు చూపించే మంచిమార్గం పరోపకారమని అన్నారు. కార్యక్రమాల్లో సీఆర్‌లు మేడపాటి సామ్యూల్, మద్దిరాల ఫిలిప్, యడ్ల హానోకు, లింగపల్లి సువర్ణరాజు, కోరాటి శ్యాం, పులిదిండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకం లాభదాయకం



తేనెటీగల పెంపకంపై మాట్లాడుతున్న కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లికార్జునరావు

ఉండి : తేనెటీగల పెంపకం లాభదాయకమని కేవీకే ప్రోగ్రామం అధికారి డాక్టర్ మల్లికార్జునరావు అన్నారు. బుధవారం స్థానిక కేవీకేలో తేనె టీగల పెంపకంపై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తేనెటీగల పెంపకం వల్ల తేనెతో పాటు పలు ఉప ఉత్పత్తులకు గిరాకీ ఉందన్నారు. కీటక విభాగం శాస్త్రవేత్త రాజేష్ మాట్లాడుతూ తేనెటీగలలో రకాలు, ఉప ఉత్పత్తులు, పెంపకం వంటివాటిపై అవగాహన కల్పించారు. ఆసక్తి ఉన్న యువకులు, మహిళలు తదుపరి శిక్షణలో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్ డెబార మెస్సియానా, ఎ.శ్రీనివాసరావు, పి.వినయలక్ష్మి, బి.రజిత పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మె

ఉండి: కార్మిక, కర్షక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోరుతూ చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర బుధవారం ఉండి సెంటర్‌కు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జేఎన్వీ గోపాలన్ మాట్లాడుతూ ప్రధాని మోదీ విధానాలను ఎండగట్టారు. కార్యక్రమంలో నాయకులు గొర్ల రామకృష్ణ, మండ సూరిబాబు, రామకూరి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్స్ సమస్యలను పరిష్కరించాలి



భీమవరంలో రేషన్ డీలర్స్ సమావేశంలో మాట్లాడుతున్న లీలామాధవరావు

భీమవరం: రేషన్ డీలర్స్ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా భరోసా యాత్ర నిర్వహిస్తున్నట్లు రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దివి లీలామాధవరావు అన్నారు. బుధవారం భీమవరంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బీవీ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాధవరావు మాట్లాడారు. రేషన్ డీలర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 7,500, పట్టణాల్లో రూ. 10 వేలు గౌరవ వేతనంతో పాటు క్వింటాల్ బియ్యానికి రూ. 150 కమీషన్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి రాజులపాటి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి నర్సింహరావు, జిల్లా గౌరవాధ్యక్షుడు అధికార సత్యనారాయణ, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భవిష్యత్తుకు భరోసా సీఎం జగన్

ఇళ్ల పట్టాల పంపిణీలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



కాళ్లలంకలో కలవపూడి గ్రామ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న పీవీఎల్, పార్టీ నాయకులు

కాళ్ల: రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుపడాలన్నా, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకావాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసం ఉందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. మండల కేంద్రమైన కాళ్లలంకలో కలవపూడి గ్రామస్తులకు కేటాయించిన భూమిలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలో సుమారు 40 మందికి ఇళ్ల పట్టాలను పీవీఎల్, వైఎస్సార్ సీపీ కలవపూడి నాయకుడు, జిల్లా ఆక్వా సలహా మండలి సభ్యుడు పెనుమత్స దుర్గాప్రసాద్‌రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి కుటుంబాన్నీ ఆర్థికంగా ముందుకు తీసుకెళుతోన్న జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. కలవపూడి గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం స్థలాలు కేటాయించి పట్టాలు అందిస్తున్నామని చెప్పారు. తన సొంత నిధులు వెచ్చించి స్థలాన్ని అభివృద్ధి చేసి లేఔట్‌లో అర్హులైన కలవపూడి గ్రామస్తులకు పట్టాలు అందించేందుకు ప్రసాద్‌రాజు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని కొనియాడారు. కలవపూడి గ్రామానికి చెందిన రాంబాబు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ గ్రామంలో ఒక రోడ్డు అయినా నిర్మించగలిగారా అని ప్రశ్నించారు. ఇటీవల ఎమ్మెల్యే రాంబాబు రహదారులు బాలేదని ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. జువ్వలపాలెం నుంచి కలవపూడి వరకు రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్లు ఖర్చు చేసి రోడ్డు నిర్మించిందని గుర్తు చేశారు. పథకాలతోపాటు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికీ వైద్యులు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. 124 సార్లు బటన్ నొక్కి పథకాలు అందించిన సీఎం జగన్ రుణం తీర్చుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ రెండు బటన్‌లు నొక్కి వైఎస్సార్ సీపీని రెండోసారి అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. ప్రతిపక్షాల అబద్ధపు హామీలను నమ్మి మోసపోతే చంద్రబాబు గతంలో మాదిరిగానే ప్రజలను మోసగిస్తారని హెచ్చరించారు. చంద్రబాబు హయాంలో ఏ ఒక్కరికన్నా సెంటు భూమిచ్చిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. లబ్ధిదారులకు ఆస్తి హక్కు కల్పించి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. జగనన్న కాలనీలో రోడ్లు, విద్యుత్, మంచి నీటి సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ జెండా ఉండి నియోజకవర్గంలో ఎగరవేయాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను చూపించి ఇళ్ల పట్టాలను అందజేశారు కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథరాజు, పార్టీ మండల అధ్యక్షుడు గణేశ్న రాంబాబు, ముదిండి మురళీ రాజు, తోటకూర చిన్న, సాగిరాజు హరివర్మ, మాదాసు అబ్బులు వంటా బత్తిన శేఖర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ర్యాబిస్ వ్యాధి రాకుండా టీకాలు తప్పనిసరి



ర్యాబిస్ వ్యాధి టీకాలు వేస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం ఏరియా పశు సంవర్ధక శాఖ అవరణలో జీవ జంతు కల్యాణ దివస్‌ను జిల్లా పశు సంవర్ధక శాఖ, జిల్లా జంతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కుక్కలకు ర్యాబీస్ వ్యాధి రాకుండా టీకాలను ఉచితంగా అందించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె.మురళీ కృష్ణ మాట్లాడుతూ మానవత్వంతో జంతువులను ఆదరించాలని, ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా జీవ జంతు కల్యాణ దివస్‌ను నిర్వహిస్తున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎంజశ్యామల మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ మూగజీవులకు చేస్తున్న సేవలు అద్వితీయమని అన్నారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు త్వరలో స్నేహ ఎన్‌జీఓ ద్వారా నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, డాక్టర్ జాఫర్ హుస్సేన్, ఏడి సత్యనారాయణ, సుంకర దాసు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్ లక్ష్యం



భీమవరం అర్బన్ : గొల్లవానితిప్పలో రోడ్డు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం (ప్రకాశం చౌక్): దంతులూరి జగన్నాథరాజు సత్రం నూతన కాంప్లెక్సు నిర్మాణ శిలఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని రూ. కోటి 50 లక్షల 30 వేలతో నిర్మించిన అభివృద్ధి పనులను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా గొల్లవానితిప్పలో రూ. 25 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ. 21 లక్షల 90 వేలతో మెయిన్ రోడ్డు నుంచి 18 ఎకరాల జగనన్న కాలనీ వరకు బీఎస్‌బీ రోడ్డును, రూ. 8 లక్షలతో పంటకాలువ బ్రిడ్జి రోడ్డు, గూట్లపాడులో రూ. 21 లక్షల 80 వేలతో రైతు భరోసా కేంద్రాన్ని, రూ. 30 లక్షలతో గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, దొంగపిండిలో రూ. 43 లక్షల 60 వేలతో గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. గత నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఉభయగోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, సర్పంచ్‌లు చిల్లే వెంకటేష్, ఒడుగు ముత్యాలరావు, జల్లా కొండయ్య, కొప్పర్తి సత్యనారాయణ, చెలంకూరి సత్తిబాబు, జవ్వాది గణేష్, గంటా శ్రీనివాస్, పెనుమాల నరసింహారావు, చెలంకూరి శివహనుమ ప్రసాద్, రేవు రాంబాబు, తిరుమాని బాలచంద్రరావు, రేవు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ

భీమవరం(ప్రకాశం చౌక్): దంతులూరి జగన్నాథరాజు సత్రం(కొపెల్లవారి సత్రం) నూతన కాంప్లెక్సు భవనాన్ని రూ.5 కోట్లుతో నిర్మించనున్నారు. ఈ కాంప్లెక్సు నిర్మాణానికి బుధవారం వంశపారంపర్య ధర్మకర్త, ధార్మిక పరిషత్ సభ్యులు మంతెన రామ్‌కుమార్‌రాజు, అనురాధ దంపతులు భూమి పూజ చేశారు. శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భూమి పూజలో పాల్గొన్ని కాంప్లెక్స్ నిర్మాణ శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దంతులూరి జగన్నథరాజు సత్రం చెందిన కాంప్లెక్స్ ద్వారా వచ్చే ఆదాయంతో సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడూరి ఉమాబాల, దేవస్థాన ఈఓ రుద్రరాజు గంగాశ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల నరసింహరాజు, తిరుమాని ఏడుకొండలు, తోట భోగయ్య,కామన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

భీమవరం: నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా పని చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం తహసీల్దార్ ఎ సుశీలదేవి, భీమవరం మావుళ్లమ్మ ఆలయం అసిస్టెంట్ కమిషనర్ బీఎల్ నగేష్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

విద్యా ప్రమాణాల మెరుగే లక్ష్యం



ప్రధానోపాధ్యాయుల వర్కుషాపులో మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ పీడీ శ్రీనివాస్‌రావు

ఆకివీడు: విద్యా ప్రమాణాల మెరుగే లక్ష్యంగా ప్రధానోపాధ్యాయులు పనిచేయాలని సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్టు రాష్ట్ర డైరెక్టర్ బి.శ్రీనివాస్‌రావు అన్నారు. భీమవరం డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామంలో వర్కుషాపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పెనుమార్పులు వచ్చాయని, విద్యా వ్యవస్థకు అవసరమైన వసతులు కలిస్తున్నారని చెప్పారు. యాప్‌ల ద్వారా, ఇతర నివేదికల ద్వారా ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలపై పని ఒత్తిడి పెరిగిందనడం సరికాదని, గత ప్రభుత్వ హయాం నుంచే యాప్‌లు వచ్చాయని వివరించారు. బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు. విద్యార్థులను ఉన్నత స్థితిలోకి తీసుకెళ్లే విధంగా విద్యా బోధన ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఓఎస్‌డీ కఠారి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తూ, విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, ఇందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కఠారి జయలక్ష్మి, కేశవరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొటికలపూడి సురేష్, సర్వ శిక్షా అభియాన్ జిల్లా పీడీ శ్యామ్ సుందర్, జేడీ బి.విజయ భాస్కర్, డీఈఓ వెంకట రమణ, డీవైఈఓ డి.శ్రీరామ్, ఎంఈఓ ఎ.రవీంద్ర, హెచ్‌ఎం శ్రీకాళహస్తేశ్వరుడు, పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు



వ్యవసాయ అధికారి వాసుకిని సత్కరిస్తున్న దృశ్యం

కాళ్ల: సాగు, తాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథరాజు అన్నారు. కాళ్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రానున్న దాళ్వాకు సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అన్ని గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపుకోవాలని అన్నారు. జగనన్న కాలనీలకు ఆరు లేఔట్‌లో విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నట్టు విద్యుత్ ఏఈ రాంబాబు తెలిపారు. కాలనీలకు తాగునీటి సదుపాయం కూడా కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో 1,480 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశామని, మార్చి 3 నుంచి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నామని డాక్టర్ సునీల్ తెలిపారు. మండలంలో ఐదేళ్లలోపు పిల్లలు 7,076 ఉన్నట్టు చెప్పారు. సర్పంచులు, ఎంపీటీసీలు రానున్న దాళ్వాకు సాగునీటి ఎద్దడి తలెత్తకుండా పంట కాలువలు అభివృద్ధి చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన వ్యవసాయ అధికారి జయవాసుకిని ఘనంగా సత్కరించారు. సమావేశంలో జిల్లా సర్పంచుల చాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ ప్రభాకర్, వైస్ ఎంపీపీలు సరాబు పద్మారాణి, మన్నే నాగలక్ష్మి పెనుమత్స విశ్వనాథరాజు, చిన్నాపరపు రాంబాబు, వేగేశ్న సూర్యనారాయణరాజు, అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రేపటి నుంచి సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు గుర్తింపు నమోదు

భీమవరం (ప్రకాశం చౌక్): స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ అధికారులు, భీమవరం పురపాలక సంఘ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పురపాలక సంఘ ఆఫీస్ నందు, భీమవరం పట్టణ పరిధిలో ఉన్న మలమురుగు, సెప్టిక్ టాంక్ శుభ్రపరిచే కార్మికుల గుర్తింపు నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. మలమురుగు శుభ్రం చేసే కార్మికులు, సెప్టిక్ టాంక్ డ్రైవర్లు, హెల్పర్లుతో పాటు ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా నిమగ్నమై ఉన్నవారు నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ పథకం ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పథకంలో నమోదు చేసుకుంటే భవిష్యత్తులో మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక సదుపాయాలు అందుతాయని వివరించారు.

20 మున్సిపల్ షాపులకు బహిరంగ వేలం

నరసాపురం: పట్టణంలోని మండ సత్యనారాయణమూర్తి, ఫిష్ మార్కెట్ మున్సిపల్ కాంప్లెక్స్‌ల్లో ఖాళీగా ఉన్న 20 షాపులకు లీజుకిచ్చే నిమిత్తం బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. హెచ్చు పాటదారులకు మూడు సంవత్సరాల కాలపరిమితితో షాపులు అప్పగించారు. మరో 20 షాపులకు ఈ నెల 16న బహిరంగ వేలం నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. తగిన ధరావత్తు చెల్లించి, సాల్వెన్సీ చూపించి పాటలో పాల్గొనాలని చెప్పారు. షాపుల రిజర్వేషన్ ఇతర వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.